ఓటరుగా నమోదు చేసుకోవాలి

బోథ్, సెప్టెంబర్ 9: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీ ఆధ్వర్యంలో యువ ఓటరు నమోదు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచితంగా కొత్త ఓటర్ కార్డు, మార్పులు ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు. సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 9: పరిసరాల శుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి హిమబిందు అన్నారు. సోమవారం గుండాల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 122 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హ్యాపీ ఉద్దీన్, మహేశ్వరి, సూపర్‌వైజర్ రాథోడ్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రేణుక, ఏఎన్ఎం సంగీత, ఎంఎల్‌హెచ్‌పీ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ముథోల్, సెప్టెంబర్ 9 : ముథోల్‌లో పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అయాద్, అసోసియేట్ అధ్యక్షుడిగా వసంత్ రావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా యోగితను ఎన్నుకున్నారు.

సఖీ కేంద్రం సేవలపై అవగాహన

ఇచ్చోడ, సెప్టెంబర్ 9 : ఇచ్చోడలోని కేజీబీవీలో సోమవారం విద్యార్థినులకు మహిళా సాధికారత, సఖీ కేంద్రం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిత జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధించడం, వరకట్న నిషేధ చట్టం గురించి వివరించారు. గృ హ హింస చట్టం, అత్యావసర సమయంలో చేయాల్సిన హెల్ప్ లైన్ నంబర్లు తెలిపారు. సైబర్ క్రైమ్, పోక్స్ చట్టం పై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి మల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

OW CIVIL B.NO.2631/2024
IN THE HIGH COURT OF JUDICATURE AT BOMBAY NAGPUR BENCH : NAGPUR
CIVIL APPLICATION NO.1572 OF 2016 (DELAY) IN FIRST APPEAL STAMP NO.8248 OF 2016

The United India Insurance Co.Ltd., having its Branch Office at Chandrapur, thr. Assistant Manager ... Appellant
Shri H.V.Thakur, Adv. for Appellant
VERSUS
Mangalabai Wd/o. Dharmaji Thombre and others ...Respondents

To,
R.No.1: Mangalabai Wd/o. Dharmaji Thombre,
R.No.2: Suresh S/o. Dharmaji Thombre,
R.No.3: Ravi S/o. Dharmaji Thombre,
R.No.4: Malanna S/o. Dharmaji Thombre,
R.No.5: Manohar S/o. Dharmaji Thombre,
All R/o. Chintal Manapur, Mandal Kawathala, Tah. Shirpur, District. Komrambhim Asifabad (Erstwhile Adilabad District).

Whereas the counsel for appellant above named has filed **C.A.F For** condonation of delay of **102 days** in filling First Appeal to this Court challenging the order dated **10/09/2015** passed by **The Chariman, Motor Accident claims Tribunal, Chandrapur in (M.A.C.P. No.71/2009)** and the same has been registered in this Court as **C.A.F. No. 1572/2016 in F.A. St. No.8248/2016.**

As the service could not be effected by regular mode, the Registrar (Judicial) Court's Order date **23/07/2024,** directed to issue notice to **R.Nos.1 to 5** by Paper Publication Under Order V Rule 20 (1-A) of the Code of Civil Procedure, 1908.

Therefore take notice that the hearing of the said C.A.F. in F.A. st will take place **Within Four weeks from the date of publication of notice** or on any day or any subsequent day which to this court may seems convenient. You are therefore directed to appear in person or by an Advocate in this Court as early as possible. If no appearance is made on your behalf, by yourself or someone by law authorized to act for you in this delay application, it will be heard and decided ex-parte in your absence.

Witness **SHRI DEVENDRA KUMAR UPADHYAYA** Chief Justice at Bombay, aforesaid this **23rd July, 2024.**

By the Court,
Sd/- Smt. A.S.KOTHALE, Assistant Registrar
High Court of Bombay, Nagpur Bench, Nagpur

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఇంద్రవెల్లి: కాళోజీ చిత్రటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

బోథ్: నివాళులర్పిస్తున్న సొసైటీ సభ్యులు

నేరడిగొండ: తహసీల్ కార్యాలయంలో..

కాళోజీకి ఘన నివాళి

దస్తురాబాద్‌లో.

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

–నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 9

సోన్: కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది

భైంసా: బహుమతులు ప్రదానం చేస్తున్న అధ్యాపకులు

నల్లబ్యాడ్జీలతో మధ్యాహ్న కార్మికుల నిరసన

నార్నూర్, సెప్టెంబర్ 9 : తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించిన సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీసీయూ రాష్ట్ర సభ్యుడు ఝాడే నాందేవ్ మాట్లాడుతూ కనీసం 26వేల వేతనం అందించాలని, వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఝాడే తాయిబాయి, చిమిన్ని, రేణుకాబాయి, మైను, శివబాయి, సులోచనబాయి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

బోథ్, సెప్టెంబర్ 9 : బోథ్‌లోని రైతు వేదికలో రైతు రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ ఇంకా కొనసాగుతున్నది. సోమవారం రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు రైతువేదికకు వచ్చి తమ దరఖాస్తులు అందజేశారు. ఏఈవోలు వాజిద్, శ్యాం సుందర్ రెడ్డి, రాము, కృష్ణ, సంతోష్ దరఖాస్తులు స్వీకరించారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

చెక్కు అందజేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

ఎదులాపురం, సెప్టెంబర్ 9 : లింగాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ నైతం నారాయణ ఈ సంవత్సరం జూలై 11వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులను ఆదుకోవాలనే ఉద్దేశంతో, తన తోటి మిత్రుడు బ్యాచ్ సభ్యుడు ఆయన నైతం నారాయణ కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా 1989 పోలీసు బ్యాచ్‌కు చెందిన మిత్రులు కలిసి రూ.50వేలు జమ చేశారు. ఈ నగదును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం చేతుల మీదుగా భార్య సుశీల, కొడుకు ప్రవీణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎలాంటి సహాయ సహకారమైనా అందజేస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడికి సూచించారు. కార్యక్రమంలో కోర్టు లైజన్ అధికారులు సయ్యద్ తాజుద్దీన్, ఈశ్వర్ సింగ్, రాఘువేంద్ర, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ఏఎస్ఐ సుభాష్, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

జైనథ్, సెప్టెంబర్ 9: జైనథ్‌కు చెందిన అల్లకొండ చిన్న భూమన్న (64) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. అల్లకొండ చిన్న భూమన్న ఐదు సంవత్సరాలుగా దీర్ఘకాలిక అస్తమా వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి తన కూతురు ఇంటిలో అందరూ నిద్రించిన తర్వాత శ్వాస ఇబ్బంది కారణంగా ఉండడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. దీంతో కూతురు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అదే రాత్రి 108 ద్వారా హుటాహుటిన చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఆదివారం కుమారుడు గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి సాగు చేస్తున్న ముగ్గురు రిమాండ్

బోథ్, సెప్టెంబర్ 9: బజార్‌హత్నూర్ మండలంలోని గోకొండ, దాబాడి గ్రామ శివారులోని వ్యవసాయ చేనుల్లో గంజాయి సాగు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోథ్ సీఐ రమేశ్ తెలిపారు. సోమవారం బోథ్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ ఆదేశానుసారం రైతులు తమ పంట చేన్లలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని సాగు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత గంజాయిని సాగు చేయవద్దని సూచించారు. పంట పొలాలకు కరెంట్ తీగలకు బదులుగా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సమావేశంలో బజార్‌హత్నూర్ సీఐ అప్పారావ్ పాల్గొన్నారు.

పిప్పల్‌కోటిలో మహారాష్ట్ర పోలీసు విచారణ

భీంపూర్ , సెప్టెంబర్ 9: భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన జానకొండ నారాయణ(38) మృతదేహాన్ని ఆదివారం మహారాష్ట్ర పింపల్‌గావ్ అటవీప్రాంతంలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో అక్కడి పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. అదే పింపల్‌గావ్ అటవీ ప్రాంతంలో కొంత కాలంగా మరో రెండు హత్యలు జరిగినందున ఈ కేసును కూడా పోలీసులు చాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన మహారాష్ట్ర పోలీసులు సోమవారం భీంపూర్ మండలం పిప్పల్‌కోటికి వచ్చారు. దీనిని అక్కడి పోలీసులు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యగానే తేల్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మహారాష్ట్ర కిన్వట్ డీఎస్పీ, సీఐ, మాండ్వి పోలీసులు, క్రైంబ్రాంచి, ఇంటెలిజెన్స్ వారు గ్రామంలో కొన్ని గంటల పాటు విచారణ చేపట్టారు. తాణా పోలీసులు, ఇంటెలిజెన్స్ వారు అన్ని కోణాలలో గ్రామంలో ఈ విషయంలో వివరాలు తీసుకున్నారు. మహారాష్ట్ర పోలీసులతో భీంపూర్ ఎస్ఐ కలీం , సిబ్బంది ఉన్నారు. కాగా మహారాష్ట్ర పోలీసులు మృతుడు నారాయణ భార్య విజయలక్ష్మి, మరో ఇద్దరిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని అక్కడి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ ఉదంతం స్థానికంగా చర్చనీయాంశమైంది.

సామాజిక మాధ్యమాల ఉచ్చులో యువత

భైంసా, సెప్టెంబర్ 9 : సామాజిక మాధ్యమాల బారిన పడుతున్న వారిలో యువతే అధికంగా ఉంటున్నారది వాస్తవం. భైంసా డివిజన్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడు ప్రేమిస్తున్నానంటూ చెప్పిన మాటలు నమ్మి యువతి హైదరాబాద్‌కు వచ్చి ఆమెను 20 రోజుల పాటు హోటల్‌లో బంధించి లైంగిక వేధింపులకు పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్‌ఫోన్‌లో ఏమి చేస్తున్నారో.. ఎవరితో చాట్ చేస్తున్నారో.. ఓ కన్నేసి ఉంచాలని పలువురు కోరుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులను ఫాలో అవ్వద్దని వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిల్లలతో చెప్పాలంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 9 : నిర్మల్‌లోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఇంట్లో దొంగతనం చోటు చేసుకుంది. కాలనీకి చెందిన శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలకు అని బంధువుల ఇంటికి వెళ్లారు. నాలుగు రోజుల అనంతరం సోమవారం ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టిన లోపలికి ప్రవేశించి దొంగలు వస్తువులను చిందరవందరగా పడేసి బీరువాలో దాచిన రూ.30 వేల నగదు, దాదాపు మూడు తులాల బంగారాన్ని అపహరించుకుపోయినట్లు బాధితులు తెలిపారు.

నిందితుడికి ఉరి శిక్ష విధించాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 9 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన నిందితుడికి ఉరి శిక్ష విధించాలని ఆదివాసీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ కనక తుకారాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు సిడాం భీంరావ్, ఆర్కా ఖమ్ము, జైరామ్, రాజేశ్వర్, హనుమంత్‌రావ్ పాల్గొన్నారు.

ఎదులాపురం, సెప్టెంబర్ 9: నిందితుడిని ఉరి తీయాలని తుడుందెబ్బ జిల్లా కన్వీనర్ వెట్టి మనోజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆదిలాబాద్ డివిజన్ అధ్యక్షుడు కుమ్ర జంగు పటేల్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సలాం వరుణ్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఆత్రం గణపతి, మండలాధ్యక్షుడు మెస్రం కేశవ్, ప్రధాన కార్యదర్శి రాము పాల్గొన్నారు.

నార్నూర్,సెప్టెంబర్ 9 : నిందితుడికి ఉరిశిక్ష పడేంత వరకు ఉద్యమిస్తామని రాయిసెంటర్ సార్‌మేడి మండాడి దౌలత్ రావ్ డిమాండ్ చేశారు. గాదిగూడ మండలం లోకారి(కే)లోని కుమ్రం భీం విగ్రహం వద్ద తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల నాయకులు, పెద్దల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవ్‌రావ్, మాజీ ఎంపీటీసీ సిడాం నాగోరావ్, జాకు, నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్,సెప్టెంబర్ 9 : జైనూర్ ఘటనపై ప్రభుత్వం స్పందించి నిందితుడిని కఠినంగా శిక్షించాలని తుడుందెబ్బ జిల్లా కో కన్వీనర్ మెస్రం మానిక్‌రావ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కుమ్రం భీం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో తుడుందెబ్బ మండలాధ్యక్షుడు శ్రీరామ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు పుసం ఇస్రూ, ఉపాధ్యక్షుడు పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఉట్నూర్, సెప్టెంబర్ 9: నిందితుడికి ఉరిశిక్ష విధించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితీ మండల నాయకుడు త్రిమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం ఉట్నూర్‌లోని ప్రెస్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు హరిప్రసాద్, మోతీరాం, జనార్దన్, తుకారాం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

దస్తురాబాద్, సెప్టెంబర్ 9 : ఖానాపూర్ డివిజన్‌లోని దస్తురాబాద్ మండలంతో పాటు మామడ, పెంబి, కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఈ నాగరాజు,సీజీఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ, సీజీఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున సబ్ డివిజన్‌లోని వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటాలి

మాట్లాడుతున్న ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ స్వామి

ఎదులాపురం, సెప్టెంబర్ 9: ఆదిలాబాద్‌లో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–11 బాల బాలికల చెస్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలను సోమవారం పాఠశాలలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ స్వామి మాట్లాడుతూ ఎంపికైన వారు ఈ నెల 14 నుంచి తెలంగాణ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. బాలికల విభాగంలో ఎస్ఆర్ హై స్కూల్ విద్యార్థి అంబటి సుకీర్తి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో శన్విత, అక్షర వీణ నిలిచారు. అలాగే బాలుర విభాగంలో రుద్ర కేదార్, ఎస్ శ్రీజన్, కే ఆయన్, జీ అంశువర్ధన్ ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఖోఖో జట్టు

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 9 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగ్రత్ ఈశ్వర్ అన్నారు. సోమవారం న్యూలోలం గ్రామంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్‌లో 34వ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సబ్ జూనియర్స్ ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 13, 14, 15వ తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఖోఖో సెలక్షన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంజీవ్ పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలకు దూరంగా ఉండాలి

నార్నూర్, సెప్టెంబర్ 9 : నార్నూర్‌లో అవాంఛనీయ సంఘటనలకు దూరంగా ఉండాలని మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. సోమవారం మండ ల కేంద్రంలో ఆదివాసీలు, మైనార్టీల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. యువత కూడా సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. రెచ్చిపోయి గొడవలు చేస్తే కేసులు నమోదు అవుతాయి, దీంతో భవిష్యత్‌ను నాశనం చేసుకున్న వారతామన్నారు. చదువుకున్న యువకులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. శాంతిభద్రతను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జ్ఞానోబాపుష్కర్, రాథోడ్ ఉత్తమ్, మహేందర్, నర్సింగ్ మోరే, జాకిరుల్లాఖాన్, హైమాద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, సెప్టెంబర్ 9 : మండలంలోని కన్గుట్ట మాజీ సర్పంచ్ ఆకుల నడ్పిన్న, అందూర్ గ్రామానికి చెందిన కారోబార్ రామారావ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షులు బోరే రవీందర్, నాయకులు కదం ప్రశాంత్ ఉన్నారు.

డెంగ్యూపై భయాందోళన వద్దు

తాంసి, సెప్టెంబర్ 9 : డెంగ్యూపై ప్రజలు భయాందోళనకు గురికావద్దని మండల వైద్యాధికారి శ్రావ్య వాణి అన్నారు. పొన్నారి, తాంసి(బీ) గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదు కాగా సోమవారం బండల్ నాగాపూర్ ఓ విద్యార్థికి జ్వరం రాగా పరీక్ష చేయగా డెంగ్యూ పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. డెంగ్యూ మామూలు జ్వరం లాగే తగ్గిపోతుందని తెలిపారు.

రెండు నెలల్లో పీహెచ్‌సీ భవనం ఏర్పాటు

పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలిస్తున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో

బేల, సెప్టెంబర్ 9: బేలలో మరో రెండు నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పూర్తి చేస్తామని జిల్లా వైద్యాధికారి కృష్ణ సూచించారు. బేలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రోగులకు చేపడుతున్న చికిత్స గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని వైద్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు పెరుగుతున్నందున ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు చుట్టు పక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి వైద్యం చేయరాదని పేర్కొన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా మలేరియా వైద్యాధికారి శ్రీధర్, మండల ప్రాథమిక వైద్యాధికారి వంశీకృష్ణ ఉన్నారు.

మాజీ ఎంపీటీసీకి పితృవియోగం

అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీమంత్రి జోగు రామన్న

జైనథ్, సెప్టెంబర్ 9 : జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ లోక భీం రెడ్డి తండ్రి లోక కిష్టారెడ్డి సోమవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి జోగు రామన్న అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, లోక కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అడప తిరుపతి, భగత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, భీంరెడ్డి, అల్లూరి కల్యాప్ రెడ్డి, దాసరి రాములు, గ్రామస్తులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

11న విద్యుత్ వినియోగదారుల సదస్సు

బోథ్, సెప్టెంబర్ 9 : బోథ్‌లోని 33/11 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు సబ్ ఇంజినీర్ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో విద్యుత్ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. బోథ్, ఇచ్చోడ, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాలకు చెందిన వినియోగదారులు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

జిల్లా మేడిగా సిడాం గంగాధర్

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 9: జిల్లా మేడీగా సిడాం గంగాధర్‌ను ఎన్నుకున్నట్లు రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గుస్సాడీ గుట్టలో కమిటీ సభ్యులతో కలిసి ఎన్నుకున్నారు. జిల్లా మేడీలను పది సంవత్సరాలకు ఒక సారి ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాయిసెంటర్ సార్‌మేడీలు ఆమోదించాలని తెలిపారు. ఇంతకు ముందు జిల్లా మేడీగా పని చేసిన మెస్రం దుర్గును రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విష్ణురావ్, జిల్లా అధ్యక్షుడు వెడ్మ కొద్దు, ప్రధాన కార్యదర్శి నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భైంసా, సెప్టెంబర్ 9: భైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి 13 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అంతేగాకుండా నర్సాపూర్ మండలంలోని గొల్లమాడలో ఎస్టీ సంఘం భవన నిర్మాణానికి రూ. 4 లక్షలు, ముస్లింల ఖబ్రస్తాన్ గోడ నిర్మాణానికి రూ. 4 లక్షలు, పద్మశాలీ సంఘ భవన నిర్మాణానికి రూ. 3 లక్షలు, కుంటాల మండలం అంబుగాం నుంచి వెంకూర్ గ్రామం వరకు గ్రావెల్ రోడ్డుకు రూ.2 లక్షలు, మెదన్‌పూర్ నుంచి మెదన్‌పూర్ తండా వరకు గ్రావెల్ రోడ్డుకు రూ.1.50 లక్షలు, మెదన్‌పూర్ నుంచి మహదేవ్ మందిరం వరకు రూ. 3 లక్షలు, లింబా (కే) నుంచి కోతుల్‌గాం వరకు రూ. 2 లక్షలు, కల్లూర్ నుంచి మోత్కుపల్లి వరకు రూ. 1.50 లక్షలు, అందకూర్ నుంచి పెంచికల్‌పాడ్ గ్రావెల్‌కు రూ. 1.50 లక్షలు, కుంటాల నుంచి దౌనెల్లి గ్రావెల్‌కు రూ. ఒక లక్ష, అంబకంటి రోడ్డు నుంచి హనుమాన్ తండా వరకు గ్రావెల్ రూ. 2 లక్షలు, దౌనెల్లి రోడ్డు నుంచి గమపూర్ తండా వరకు గ్రావెల్‌కు రూ. ఒక లక్ష ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో బుచ్చన్న, ఫారూఖ్ హైమద్, ఎజాజ్ హైమద్, సాబీర్ పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాలను ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించాలి

భీంపూర్, సెప్టెంబర్ 9 : తాంసి, భీంపూర్ మండలాల్లోని 26 ఆదివాసీ గ్రామాల్లో వందశాతం గిరిజనులు నివాసం ఉంటున్నారని, వాటిని ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించాలని అందర్‌బంద్ రాయిసెంటర్ ప్రతినిధులు సోమవారం భీంపూర్ తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌కు ప్రతిని(కాపీని) పంపారు. వినతిపత్రం అందించిన వారిలో రాయిసెంటర్ సార్‌మేడి అన్నుపటేల్. ప్రతినిధులు విజయ్, మనోహర్, ప్రేమ్‌సాగర్, వినోద్ ఉన్నారు.

తాంసి, సెప్టెంబర్ 9 : తాంసి మండలంలోని గిరిగావ్, లింగూడ, అట్నంగూడలను ఏజెన్సీ గ్రామాలుగా మార్చాలని మండల ఆదివాసీ నాయకులు తహసీల్దార్ లక్ష్మికి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు కుమ్ర భరత్. ఆయా గ్రామాల ఆదివాసులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

ముథోల్, సెప్టెంబర్ 9 : పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏఎస్పీ అవినాశ్ కుమార్ సూచించారు. సోమవారం ముథోల్‌లోని జీఎం ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు నిమజ్జన శోభాయాత్రను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. డీజేలకు పర్మిషన్ ఉండదని తెలిపారు. యువకులు పోలీసులకు పరస్పర సహకారాన్ని అందించి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సీఐ మల్లేశ్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎస్ఐ సాయికిరణ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, గౌరవాధ్యక్షుడు సుదర్శన్, ఎంపీడీవో శివ కుమార్, ఏఈ శ్రీకాంత్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసైన్డు భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి

సోన్, సెప్టెంబర్ 9 : సోన్ మండలం కడ్తాల్ గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 208, 209, 210, 212లో 70 ఎకరాల భూమిని ప్రభుత్వం దళితులకు కేటాయించగా దానిని కొందరు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కడ్తాల్ గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 1998లో అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ కింద 70 ఎకరాల భూమిని దళితులకు సాగు చేసుకునేందుకు పంపిణీ చేశారు. 15 సంవత్సరాల పాటు పంటలు సాగు చేయగా ఆ తర్వాత ఆ భూమిని నిర్మల్‌కు చెందిన తక్కరి సత్యనారాయణ దళిత రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేశారని ఆరోపించారు. భూమిలో ప్రస్తుతం ప్లాట్లు చేసి ఎక్కువ ధరకు విక్రయించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నందున అసైన్డ భూములను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు. ఆ భూమిలో ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకోవాలని దానికి తమందరూ కూడా సంపూర్ణ సహకారం అందిస్తామని వెంటనే భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్‌గౌడ్

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 9 : గౌడ ఐక్య సాధన సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా వేంపల్లి ప్రవీణ్ గౌడ్ నియమితులయ్యారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన ఆయనను పలువురు అభినందించారు.

మండల కళాకారుడికి అఖండ నేషనల్ నంది అవార్డులు

ఇచ్చోడ, సెప్టెంబర్ 9 : హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో మోర్ల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన అఖండ నేషనల్ నంది అవార్డుల కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్, కార్యదర్శి కాత్లే ఆనంద్‌కు సువర్ణ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ తాము చేసిన కళా ప్రదర్శనలు, సేవా కార్యక్రమాలను గుర్తించి అఖండ జాతీయ నంది అవార్డు ప్రముఖ సినీ నటులు రాజేశ్వరి చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. సహకరించిన కళాకారులందరికీ, మోర్ల్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వంశీకి కృతజ్ఞతలు తెలిపారు.